# ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి

■ సివిల్ సప్లయీస్ డైరెక్టర్‌గా ప్రస్తుత కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బదిలీ



మంత్రి వాకిటి శ్రీహరి

**ఖమ్మం-నవభూమిబ్యూరో:** ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టిని నియమితులయ్యారు. ప్రస్తుతం ఖమ్మం కలెక్టర్‌గా పనిచేస్తున్న ముజమ్మిల్ ఖాన్ రాష్ట్ర సివిల్ సప్లయీస్ డైరెక్టర్‌గా, హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌గా బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గత సంవత్సరం జూన్‌లో పెద్దపల్లి జిల్లా నుంచి బదిలీపై ఖమ్మం కలెక్టర్‌గా వచ్చిన ముజమ్మిల్ ఖాన్.. ఏడాదిపాటు జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించారు.



అనుదీప్ దురిశెట్టి,కలెక్టర్ ఖమ్మం

ఈ కాలంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించారు. ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారన్న పేరొందారు. క్షేత్రస్థాయిలో పర్యటనలను నిరంతరం చేయడం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేయడానికి ప్రయత్నించారు. ఆడ పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, వారిని ఆకాశమంత ఎదగనివ్వాలని ఆకాంక్షిస్తూ 'మా ఇంటి మణిదీపం' కార్యక్రమాన్ని చేపట్టారు. ఇక ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులతో కూర్చొని పాఠాలు విన్నారు. కొన్ని కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

**గతంలో ఉమ్మడి జిల్లాలో పని చేసిన దురిశెట్టి**

హైదరాబాద్ కలెక్టర్‌గా పనిచేస్తున్న అనుదీప్ బదిలీపై ఖమ్మం కలెక్టర్‌గా వస్తున్నారు. 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అనుదీప్.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2019, మే 24న భద్రాద్రి జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఆ తరువాత అదే జిల్లాలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గా పనిచేశారు. 2021, జూన్ 1న భద్రాద్రి జిల్లా కలెక్టర్‌గా నియమితులై 2023, జూన్ 15 వరకూ పనిచేశారు. పాలనాపరంగా భద్రాద్రి జిల్లాపై తనదైన ముద్రవేసుకున్నారన్న పేరొందారు.

భద్రాచలంలో వరదల సమయంలో వరద బాధితులకు మెరుగైన సేవలందించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడంలో కీలకప్రాత పోషించారు. పాలనాపరమైన అంశాలపై పట్టున్న అధికారిగా, సౌమ్యుడిగా, మితభాషిగా అనుదీప్‌కు పేరుంది. ఆయన ఖమ్మం కలెక్టర్‌గా నియమితులు కావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో ఆయనకున్న అనుబంధం పాలనాపరంగా మరింత ఉపయోగపడే అవకాశం ఉందన్న అభిప్రాయం అధికారుల్లో వ్యక్తమవుతోంది. భద్రాద్రి కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో సంస్కరణలను చేపట్టడంతోపాటు పాఠశాల విద్య, గిరిజన సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నూతన మంత్రి వాకిటి శ్రీహరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానంలో ఇటీవల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరిని ప్రభుత్వం నియమించింది.

ఖమ్మం జిల్లా నుంచి మంత్రులుగా ప్రాతినిథ్యం వహిస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వరంగల్ ఇన్‌చార్జి మంత్రిగా ప్రభుత్వం యథాతథంగా కొనసాగిస్తోంది. కానీ.. నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా కొనసాగుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కరీంనగర్ ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు అప్పగించింది. తుమ్మల స్థానంలో నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నూతన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.


కాగా సింగరేణి సంస్థలో కీలకమైన పోస్టుగా భావించే డైరెక్టర్ (పా)గా ఐఏఎస్ అధికారి గౌతమ్ పోట్రును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాచలం ఐటీడీఏ పీవోగా గత సంవత్సరం వరకూ పనిచేసిన గౌతమ్ పోట్రు.. ప్రస్తుతం మేడ్చల్ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. సింగరేణిలో అత్యంత కీలకమైన డైరెక్టర్ (పా) పోస్టును ప్రభుత్వం ఐఏఎస్ అధికారితో భర్తీ చేసింది.

ఖమ్మం జిల్లా ప్రజలు విస్మయం

ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్ బదిలీ ఖమ్మం జిల్లా ప్రజలను విస్మయానికి గురి చేసింది. వచ్చిన ఏడాదిలోనే ముజమ్మిల్ ఖాన్ జిల్లా ప్రజలకు చేరువ అయ్యారు. వేగంగా నిర్ణయాలు తీసుకోవడం,ప్రజలతో మమేకమవ్వడం,అలాగే వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం,భేషజాలు వదిలి పొలాల్లోకి వెళ్లి రైతు కూలీలతో మాట్లాడటం వారితో కలిసి భోజనాలు చేయడం, అలాగే హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వారితో భోజనాలు చేయడం వంటి కార్యక్రమాలతో ఖమ్మం జిల్లా ప్రజలకు చేరువ అయ్యారు. అలాంటి క్రియాశీలక వ్యక్తిని బదిలీ చేయడం సబబు కాదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. కనీసం రెండు మూడేళ్లు ఉంచితే బాగుండేదని అంటున్నారు.



ముజమ్మిల్ ఖాన్ బదిలీ

# నవభూమి

జిల్లా అనుబంధం

12 జూన్ ,2025 గురువారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


## బాల కార్మికులను గుర్తించండి -
# పాఠశాలల్లో చేర్పించండి

◆ వాల్ పోస్టర్లు ఆవిష్కరించినఅదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్




**కొత్తగూడెం జూన్ 12 నవభూమి ప్రతినిధి:** బడి ఈడు బాలలందరూ బడిలోనే ఉండాలని బాల కార్మికులుగా ఎవరూ మిగిలిపోకూడదని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పిలుపునిచ్చారు.జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లు ఆయన గురువారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైనందున బడి ఈడు పిల్లలందరినీ కూడా పాఠశాలలో చేర్పించాలని ఎవరు కూడా పని ప్రదేశంలో ఉండవద్దని బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. బడిబాట కార్యక్రమం ప్రారంభమైనందున ప్రజలు తల్లిదండ్రులు అధికారులు అందరూ కలిసి నూరు శాతం పాఠశాలలో నమోదు జరిగే విధంగా కృషిచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించడానికి కృషి చేయాలని తెలిపారు. బాలలు ఎక్కడెక్కడ పని ప్రదేశాలలో ఉన్నారో గుర్తించాలని తెలిపారు. జిల్లాలోని బడిఈడు బాలలందరూ తప్పనిసరిగా పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎం డి షార్ఫోద్దీన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారిని హరి కుమారి, డిసిపియు యూనిట్ బాధ్యులు అజీజ్, నాగరాజు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ధర్నా

**కొత్తగూడెం-నవభూమి** : అటవీ శాఖ ఆధీనంలో ఉన్న అశ్వారావుపేట మండలం రామన్నగూడెంలోని సర్వే నంబర్ 30, 36, 39లోని భూములు తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు మూడు రోజులుగా పాదయాత్ర చేస్తూ గురువారం భద్రాద్రి కలెక్టరేట్ వద్దకు చేరుకుని ధర్నా చేపట్టారు. జోరు వాన కురుస్తున్నా లెక్క చేయకుండా బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుడు మడకం నాగేశ్వరరావు మాట్లాడుతూ రామన్నగూడెంకు చెందిన దాదాపు 150 కుటుంబాలు సర్వే నంబర్ 30, 36, 39లోని భూముల్లో తాతల కాలం నుంచి వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నాయని తెలిపారు.

వారికి ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలు సైతం ఇచ్చిందని, అయినా లంకలపల్లి రెవెన్యూ గ్రామ సర్వే నంబర్ ఇదే అని, ఇది అటవీ శాఖ భూమి అని ఆదివాసీలను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2011లో హైకోర్టు సైతం సాగు చేసుకుంటున్న 573 ఎకరాలు ఆదివాసీలదేనని స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ కోర్టు తీర్పును అధికారులు అమలు చేయడం లేదని ఆరోపించారు. కలెక్టర్ జాయింట్ సర్వే చేయించి ఆదివాసీల భూములు అప్పగించాలని కోరారు. అలాగే రామన్నగూడెంలో మంజూరైన నాలుగు ఇందిరమ్మ ఇండ్లను సైతం గిరిజనేతరులకు కేటాయించి పీసా చట్టాన్ని తుంగలో తొక్కారని, ఆదివాసీలకు అన్యాయం చేస్తున్న ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా.. ఆందోళన విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ వారి వద్దకు చేరుకొని సమస్యను సావధానంగా విన్నారు. కలెక్టర్‌కు సమస్యను వివరించి పది రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# మండల స్థాయిలో ఆదర్శ విద్యాలయంగా ముత్తారపుకట్ట










**ఇల్లెందు జూన్ 12 నవభూమి ప్రతినిధి:** 2025-2026 విద్యా సంవత్సరంలో బడిబాటలో భాగంగా ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ఏఏపిసి కమిటీ, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ( పిటిఎం) నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వనైనది. గత విద్యా సంవత్సరంలో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు టిసి లు ఇచ్చారు. 5o చిల్డ్రన్ పిల్లలను 1వ తరగతిలో చేర్చుకోవడం జరిగింది.తల్లిదండ్రుల సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పిల్లల్లో సాధించాల్సిన విద్యా ప్రమాణాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక వసతులు ఏర్పాటు, స్వచ్ఛంద ఉపాధ్యాయురాలు నియామకం, ఇంటి వద్ద రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేసి ప్రతిరోజూ స్టడీ అవర్ లో కూర్చోబెట్టి ఇంటి వద్ద చదివించడం, విద్యార్థులను ప్రతిరోజూ బడికి పంపడం ద్వారా హాజరు శాతం పెంచడం, పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవడం, పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవడం వంటి తదితర అంశాలు ఎజెండాలో చేర్చి తల్లి దండ్రులు ఏఏపిసి సభ్యులతో చర్చించి తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ కబ్బాకుల రవి, ఉపాధ్యాయులు అరె%శీ% రవికుమార్, ప్రత్యూష, మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ, తల్లిదండ్రులు, ఏ ఏ పి సిసభ్యులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్ జూన్ 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్.రజినీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# బత్తుల 'జీవన రేఖలు' పుస్తకావిష్కరణ

◆ **14న సాయంత్రం నాలుగు గంటలకు**

**సత్తుపల్లి, నవభూమి, జూన్ 12 :** బత్తుల వెంకటేశ్వరరావు జీవన రేకులు పుస్తక ఆవిష్కరణ సభ జూన్ 14 సాయంత్రం నాలుగు గంటలకు కళాభారతి లో జరుగుతుందని బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు కొండపల్లి విజయకుమార్ , కూకలకుంట రవి తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ మేధావులకు శ్రేయోభిలాషులకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గురువారం బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వీర తెలంగాణ, నక్సల్ బరి, శ్రీకాకుళ రైతాంగ పోరాటాలతో ఉత్తేజమైన ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ముద్దుబిడ్డ కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు న్యాయవాద వృత్తిని వదిలి ప్రజ న్యాయం కోసం అమరుడైన తొలి విప్లవకారుడన్నారు. నక్సల్ బరి మేఘగర్జనతో తెలంగాణ మాగాణంలో పులకించి తొలకరి జల్లులు కురిపించి తొలిపొద్దు సూర్యుడై అస్తమించాడన్నారు. బత్తుల వెంకటేశ్వరరావు మేధావి, విప్లవకారుడన్నారు. ఆయన నమ్మిన విప్లవ ఆశయాలకు చేయూతనివ్వాల న్నారు.ఆ లక్ష్యంతో సమాజాన్ని చైతన్య పరచాలనే ఆశయంతో సత్తుపల్లిలో 1983 మే 8వ తేదీన కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరావు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పడిందన్నారు. అప్పట్నుంచి బత్తుల మెమోరియల్ ట్రస్ట్ గ్రంథాలయం నిర్వహిస్తూ అనేక చర్చ కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ప్రధానంగా సామాజిక అంశాలపై ప్రముఖులను పిలిచి ఉపన్యాలు ఇప్పించామన్నారు. దాతలు సహకారంతో ఎన్నో దిన, వార ,పక్ష ,మాస్ పత్రికను తెప్పించి గ్రంథాలయంలో అందుబాటులో ఉంచిందన్నారు. ఇవి నిరుద్యోగులకు, రీ చర్చ్ స్కాలర్స్ కు ఎంతగానో ఉపయోగపడ్డాయని వారు తెలిపారు. అంతేకాకుండా నేటి భారతం అనే పుస్తకాన్ని రెండు సంచికలు తీసుకొని వచ్చిందన్నారు. బత్తుల వెంకటేశ్వరరావు విప్లవ జీవితాన్ని ఒక పుస్తక రూపంలో తీసుకురావాలని ట్రస్ట్ భావించిందన్నారు. వారి జీవిత సమాచారాన్ని కామ్రేడ్స్ శివలింగం సేకరించారని తెలిపారు. ఈ పుస్తక ఆవిష్కరణకు ఇల్లందు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గుమ్మడి నరసయ్య , విద్యా పరిరక్షణ కమిటీ జాతీయనాయకులు డి.రమేష్ పట్నాయక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర రావు హాజరవుతారన్నారు. ఈ పుస్తక ఆవిష్కరణ సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఏజెన్సీ చట్టాల ఉల్లంఘన

**గుండాల జూన్ 12 నవభూమి:** షెడ్యూల్డ్ ఏరియా ప్రాంతంలో అన్ని రకాల హక్కులు కల్గి ఉన్న ఆదివాసులకు రాజ్యాంగం చెపుతున్న ఏజెన్సీ చట్టాల ప్రకారం ఈ ప్రాంతంలో పూర్తి హక్కులు కల్గి ఉన్న ఆదివాసులకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని నిబంధనలు ఉన్నా అవి గాలికి వదిలేసి నిబంధనలకు విరుద్ధంగా వలసవాద గిరజనేతరులకు ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసి ఆదివాసీలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అవహేళన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల చట్టాలను, హక్కులను అమలు చేయకుండా, ఈ ఆదివాసీల ప్రాంతంలో ఎలాంటి ప్రాథమిక హక్కులు లేని వారికి ఇందిరమ్మ ఇల్లను తాకట్టు పెట్టి ఆదివాసీలను మోసం చేస్తుందని తుడుందెబ్బ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రిగా పని చేస్తున్న సీతక్క నియోజిక వర్గంలో ఈ హక్కుల ఉల్లంఘన జరగడం చాలా విచారకరమని, తక్షణమే ఈ నీచమైన విధానంను మానుకొని చిత్త శుద్ధి ఉంటే, మొదట ఎన్నో ఏళ్ళుగా కనీస గుర్తింపుకు నోచుకోని ఆదివాసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, కానీ రాజకీయ మనుగడ కోసం మాత్రమే ఇలాంటి ఆదివాసీలకు అన్యాయం తలపెట్టే కుటిల విధానాలను మానుకొని, ఆదివాసీల మనోభావాను గౌరవించే విధంగా మసలు కోవాలని అధికారులు సైతం అమలులో ఉన్న షెడ్యూల్ ఏరియా చట్టాలను పరిరక్షించాలని, అదే విధంగా రోడ్లు, వంతెనలు, కలవర్టుల నిర్మాణాలలో నాసిరకం పనులు జరుగుతున్నాయని, వాటిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం సిగ్గు చేటని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆదివాసుల ప్రాంతం మలో చట్టాలకు లోబడి సంక్షేమ పథకాలను అందించాలని, ఏజెన్సీ ఏరియాకు మంజూరు అవుతున్న అభివృద్ధి పనులను గిర్జనేతర దోపిడీ కాంట్రాక్టర్ల కు ఇవ్వకుండా, నియోజిక వర్గంలో మంత్రి సీతక్క గెలుపుకోసం అహర్నిశలు పాటు పడిన స్థానిక ఆదివాసి



నిరుద్యోగ యూత్ కు అప్పగించి పనులలో ఎలాంటి నాసిరకం లేకుండా చర్యలు తీసుకోవాలని, యువత సైతం జరుగుతున్న తప్పుడు విధానాలను ప్రశ్నిస్తూ తమ ఆర్థిక ఎదుగుదలకు మంత్రి పాటు పడే విధంగా మంత్రి ని అడగాలని, ఈ తరుణంలో ఆదివాసీలు తమ ఉనికిని కాపాడుకునే దిశగా రాజకీయ, ఆర్థిక ఎదుగుదలకు సిద్ధం కాకుంటే నష్టపోయేది మనమే అనే విషయంను గుర్తు పెట్టుకోవాలని ఒక వేల గిర్జనేతరుల మాయ మాటలు విని, అధికార కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించ కుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుదామని, తక్షణమే, చట్టావిరుద్ధంగా గిర్జనేతరులకు కేటాయించిన ఇందిరమ్మ ఇల్లను రద్దు చేయకుంటే దశల వారిగా ఆందోళన చేపడుతామని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఆగబోయిన రవి హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగ రావు, మండల అధ్యక్షులు ఈక విజయకుమార్, సిద్దబోయిన లక్ష్మి నారాయణ, కల్తీ నరేష్, భూపతి రమేష్, బంగారు పాణి లు పాల్గొన్నారు.

# ఘనంగా స్టెల్లా మేరిస్ ఆహ్వాన వేడుకలు

**బూర్గంపాడు జూన్ 12 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో మొరంపల్లి బంజర్ లో స్టెల్లా మేరిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా ఆహ్వాన వేడుకలు జరిగాయి. దేశభక్తి పాటలతో పిల్లల నృత్యాలతో అందరిని ఆకర్షించే రీతిగా ఈ ఆహ్వాన వేడుకలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం వారు జూన్ 12వ తారీఖున పాఠశాలలను పునః ప్రారంభించిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఈ సందర్భంగా స్టెల్లా మెరిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అంగరంగ వైభవంగా పిల్లల తల్లిదండ్రులను గౌరవిస్తూ ఆకట్టుకొనే రీతిలో ఆహ్వాన వేడుకలు జరిగాయి. స్టెల్లా మేరిస్ యొక్క ప్రత్యేకతలు చక్కని ఆహ్లాదకరమైన ప్రదేశంలో పాఠశాలను నిర్మించడం జరిగింది. క్రమశిక్షణకు మారుపేరు స్టెల్లా మేరీస్ పాఠశాల అని చెప్పవచ్చు. ఈ సందర్భంగా స్టెల్లా మెరిస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సుమలత మాట్లాడుతూ మండల ప్రజలు పాఠశాలకు సహకరిస్తూ, వారు చూపిస్తున్న ప్రేమధారణ స్టెల్లా మెరిస్ పాఠశాలకు గత సంవత్సరము అన్ని విధాలుగా తల్లిదండ్రులకు, ప్రజలందరికీ పరోక్షంగా, ప్రత్యక్షంగా సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ పిల్లలు ఆడుకోటానికి చక్కని ఆటల స్థలము కంప్యూటర్ పరికరములు, పిల్లలు స్కూల్లో అడుగుపెట్టిన మొదలు వారి ఇంటికి వెళ్లే వరకు ఇంగ్లీషులోనే మాట్లాడుతూ చక్కని నైపుణ్యత గల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిరాలు కలిగి మంచి విద్యను అందిస్తున్న టీచర్స్ మరియు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతిదీ ఇంగ్లీష్ లోనే వారికి నేర్పిస్తూ జాగ్రత్తగా చూసుకోవడం టీచర్ల నైపుణ్యం. ప్రతి ఒక్కరు సహకరిస్తున్న విధానాన్ని బట్టి స్టెల్లా మెరిస్





యాజమాన్యం తరపున ఈ సమయంలో ప్రిన్సిపాల్ సిస్టర్ సుమలత అందరికీ అభినందనలు తెలియజేశారు.

# అమ్మమాట అంగన్వాడీ బాట

**ఫ్రీ అడ్మిషన్లు, డ్రెస్ కోడ్, మిల్లెట్స్**
**క్రీడా పరికరాలు, టీవీలో బొమ్మల సీరియల్స్**
**పాఠ్య పుస్తకాలు**







**గుండాల జూన్ 12 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు మరింత బలోపేతంగా నిర్వహిస్తూ చిన్నపిల్లలను వారి తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఫలితంగా అంగన్వాడీ లలో చిన్నపిల్లలు సంఖ్య గణినియంగా పెరుగుతుంది. జూన్12న గుండాల అంగన్వాడీ 1ల సెంటర్ లో అంగన్వాడీ టీచర్, సూపర్ వైజర్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట - ప్రవేట్ వద్దు అంగన్వాడీ ముద్దు కార్యక్రమాని వినూతంగా నిర్వహించారు. చిన్నారులనుండి వారి తల్లిదండ్రులు నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా అంగనివాడి సూపర్ వైజర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం అంగన్వాడీ బడిలో చదువుతున్న పిల్లలకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. స్నాక్స్, మధ్యాహ్నం భోజనం, వారానికి ఒకసారి ఎగ్ బిర్యానీ ఉంటుందని అన్నారు. పిల్లలు ఆదుకోవడానికి ఆట వస్తువులు ఇస్తున్నారనీ అన్నారు. టీవీలో ఆట బొమ్మలు చూసే సౌకర్యం ఉంటుందని తెలిపారు, అలాగే పిల్లలు పోషక పదార్థాలు, పిల్లలలో శరీర బరువు కోసం ప్రత్యేక ఆహార్యం పల్లి చెక్కలు మిల్లెట్స్, బాలామృతం తదితర పదార్థాలు పిల్లలకు అంగన్ వాడి సెంటర్లలో ఇస్తారని, అందుకే ప్రతి తల్లిదండ్రులు మూడు సంవత్సరాలు నిండిన చిన్న పిల్లలు ను తక్షణమే అంగన్వాడీ సెంటర్లలో చేర్పించాలని కోరారు. చిన్న పిల్లలు కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు అంగన్వాడీ కేంద్రాల్లో ఇస్తున్నారనీ దానిని పిల్లలు, తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ పూలమ్మ, ఆయమ్మ రాజ్యలక్ష్మి, చిన్న పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సిపిఐ మండల కార్యదర్శిగా వెంకన్న



**గార్ల, నవభూమి, జూన్ 12:** సిపిఐ పార్టీ గార్ల మండల కార్యదర్శి గా జంపాల వెంకన్న మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మండలం పరిధిలోని కొత్త తండా గ్రామం లో బుధవారం జరిగిన మండల మహాసభ లో చేసిన తీర్మానాలు, మండల కమిటీ ఎన్నిక వివరాలను పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ గురువారం విడుదల చేశారు. నూతన కార్యదర్శి గా జంపాల వెంకన్న తో సహాయ కార్యదర్శులు గా రాగం రమేష్, సోమనభోయిన కృష్ణ మూర్తి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మండలం లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం తో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. వెంకన్న కు పార్టీ సీనియర్ నాయకులు, ఇతర పార్టీల నాయకులు అభినందించారు.

# గూడులేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు

- ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య
- ఇందిరమ్మ ఇళ్ళకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య
- కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యం



**ఇల్లెందు జూన్ 12 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ కార్యక్రమం మొదటి విడతలో భాగంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు చెందిన లబ్ధిదారుల ఇంటి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలకు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై పలు వార్డుల్లో శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గూడులేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు, కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు. లబ్దిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇంటినిర్మాణం చేపట్టాలని, నియోజకవర్గ వ్యాప్తంగా గతంలోనూ, ఇప్పుడు తన హయాంలోనే నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు కావడం నా పూర్వజన్మ సుకృతంగ భావిస్తున్నానని, కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు ప్రక్రియ చేపట్టడం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందాయని అన్నారు. 24 వార్డుల్లో పెద్దయెత్తున స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ, ఏఈ, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ శ్రీకాంత్, డీఈ మురళీ, ఇల్లందు డీఎస్పీ. చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్.ఐ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియెల్, జనరల్ సెక్రటరీ మొహ్మద్ జాఫర్, నాయకులు మడుగు సాంబమూర్తి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసం లక్ష్మణ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, 24 వారులకు చెందిన వార్డు







అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పట్టణ, మండల సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి నేనుసైతం చేయూత

- నూతన కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శ్రీకారం

**దమ్మపేట జూన్ 12 నవభూమి:** నూతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం దమ్మపేట మండలం పట్వారిగూడెం ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, అశ్వారావుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలల ఆవరణంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యా ప్రాముఖ్యతను వివరించారు. నేటి విద్యార్థులు రేపటి పౌరులని వారు చదువులో మెరుగులు దిద్దుకొని సాంకేతిక పరిజ్ఞానం మానవీయ విలువలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫార్ములు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా సేవలు ప్రతిబింబించేలా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఒక నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే వివరించారు. విద్యారంగ అభివృద్ధే సమాజ అభివృద్ధికి నాంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి నేనుసైతం చేయూత అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్వయంగా ప్రవేశపెట్టి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలలో అత్యవసర వసతులు కల్పించడానికి శ్రీకారం చుట్టి ప్రముఖులు విద్యావంతులు ఉద్యోగ వ్యాపార సామాజిక సేవ కార్యకర్తల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులకు చేయూతనందిస్తామని పేర్కొన్నారు. అనంతరం పట్వారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక గ్రామస్తుల సహకారంతో విద్యార్థుల సౌకర్యార్థం నెలకొల్పిన మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించి దాతలను అభినందించారు. అనంతరం డ్వాక్రా మహిళలకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సహకారంతో బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన ఒక కోటి పదమూడు లక్షల చెక్కును అందజేసి మహిళలను నిధులు సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు కీసరి లక్ష్మీ ,ప్రసాద్ రావు,పలుపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





## విలేకరిని పరామర్శించిన సిడిపిఓ నిర్మల జ్యోతి



**కల్లూరు, నవభూమి, జూన్ 12:** కల్లూరులో మన తెలంగాణ పత్రికలో విలేఖరిగా పనిచేస్తున్న ఉబ్బన బాబురావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలికి గాయమై తన నివాసంలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సిడిపిఓ నిర్మల జ్యోతి తన సిబ్బందితో గురువారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారితో పాటు పరామర్శించిన వారిలో గురుకుల పాఠశాల మాజీ ప్రిన్సిపల్ నాగరాజు, మదర్ తెరిసా ఫౌండేషన్ అధిపతి బాబురావు, పులిచింతల ఏఈ రమేష్, ఖమ్మం ఏసిపి కార్యాలయం హెడ్ కానిస్టేబుల్ అశోక్, కారేపల్లి ప్రధానోపాధ్యాయుడు శ్రీను నాయక్, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి రామారావు, మాజీ జడ్పిటిసి మేకల కృష్ణ, మాజీ ఎంపిటిసి దామల రాజు, మాజీ వార్డు మెంబర్ కాంతారావు, కల్లూరు ఏసి డిపిఓ రత్తమ్మ, సూపర్వైజర్లు సుజాత, భవాని, పద్మ తదితరులు ఉన్నారు.

## ఖమ్మంనగర్ మేయర్,మంత్రి పొంగులేటి క్యాంపు ఇన్ చార్జిని కలిసిన ఆయుష్ డాక్టర్స్ యోగా బృందం










**తిరుమలయపాలెం నవభూమి జూన్ 12** 11వ అంతర్జాతీయ యోగా డే దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 21 న జరుగు యోగా కార్యక్రమానికి గురువారం మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్ ఇన్ చార్జి థంబూరు దయాకర్ రెడ్డిని , ఖమ్మం నగర్ మేయర్ . పి నిరజా మార్యద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు ఈ కార్యక్రమం లొ డిపిఎం బాబు, కనకలక్ష్మి, యస్. ప్తకాష్, టి. ప్రసన్న, న్. శ్రీకాంత్, పాల్గొన్నారు మరియు యోగా డే లొ భాగంగా ఈ రోజు 53 వ డివిజన్ పార్టీ నందు పార్క్ కు వచ్చిన 20 మంది పిల్లలతో యోగా చేయించారు ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు న్. శ్రీకాంత్,టి ప్రసన్న, పాల్గొన్నారు

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి చేయాలి

◆ **అబ్దుల్ బాసిత్, కరస్పాండెంట్ మోడ్రన్ ఇఖ్రా స్కూల్**



**కొత్తగూడెం జూన్ 12 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కార్పోరేషన్ 12వ వార్డులోని సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ బాల కార్మికులు లేని సమాజం కోసం అంతర్జాతీయ బాల కార్మిక సంస్థ 2002 నుండి కృషి చేస్తుందని, సమాజంలో బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కోసం ప్రతి సంవత్సరం జూన్ 12వ తేదీన అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. నేడు ప్రపంచం శాస్త్ర సాంకేతికంగా ఎంతో ప్రగతిని సాధించింది. కానీ నేటికీ అనేక దేశాల్లో బాల కార్మిక వ్యవస్థ కోనసాగడం చాలా దురదృష్టకరమైన విషయం, ముఖ్యంగా మన దేశం సుసంపన్నమైన సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. అయినా అవి అందని ద్రాక్ష పండ్ల లాగే ఉండిపోయాయిందని అన్నారు. ఆటపాటలతో ఉల్లాసంగా గడపాల్సిన పిల్లల చేత పనులు చేయించడం అనాగరిక చర్య అని అన్నారు. అనేక మంది చిన్నారుల జీవితాలు ఇటుక బట్టీ ల్లో, ప్రమాదకరమైన టపాసుల తయారిలో మగ్గిపోవడం దురదృష్టకరం అన్నారు. పేద పిల్లల తల్లిదండ్రుల జీవన విధానం లో మార్పులు రావాలి. వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయాలి. అప్పుడే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యం అవుతుంది. కేవలం నినాదాలు చేస్తూ, సంవత్సరానికి ఒకసారి ఇలా బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటు, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదు అన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం లో మనమంతా కలిసి కట్టుగా కృషి చేద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు ప్రసన్న, సల్మా, నసరత్, విజయ లక్ష్మి, సరస్వతీ, లతీఫా, అనితా విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

భద్రాచలం మండల ఎంపీడీఓ నారాయణ



**భద్రాచలం జూన్ 12 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం మండలంలోని జగదీష్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నేడు బడిబాటలో భాగంగా తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయులు సమావేశము, విద్యార్థులకు నోట్ పుస్తకములు, పాఠ్య పుస్తకములు మరియు యూనిఫామ్ అంద చేయుటకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయబడింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని అభివృద్ధిలోకి వస్తే వారి కుటుంబాల యొక్క జీవనస్థితి మెరుగుపడుతుందని విద్యను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి టి. రమ మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విద్యార్థులు అందరినీ క్రమశిక్షణ కలిగిన ఉత్తమ వ్యక్తులుగా సమాజానికి అందించాలని కోరారు. తల్లిదండ్రులు ప్రతినెల పీటీమ్ సమావేశాలకు హాజరుకావాలని వారి చిన్నారుల యొక్క అభివృద్ధిని గమనించాలని కోరినారు. మన అవాస ప్రాంతంలో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ బడులలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ, మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వాష్ ఐ టి సి కోఆర్డినేటర్ రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంచిన బస్సు పాస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

◆ **సిపిఎం ఆధ్వర్యంలో నిరసన**






**భద్రాచలం జూన్ 12 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్సు పాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు పాసులపై 20% నుండి 50% వరకు పెంచడం వల్ల ప్రజలపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. విద్యార్థుల బస్ పాస్ పై కూడా చార్జీలు పెంచడంతో సామాన్య విద్యార్థులపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. స్కూల్ ఓపెనింగ్ కావడంతో పల్లె ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు పాసుల ద్వారా వచ్చి చదువుకునే విద్యార్థులకు భారం అవుతున్నాయని అన్నారు. తక్షణమే పెంచిన బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు పథకం పెట్టి వచ్చిన నష్టాన్ని ఈ విధంగా చార్జీలు పెంచి సామాన్య ప్రజలపై భారాల మోపడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, సంద్ర భూపేంద్ర, కుంజా శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, ధనకొండ రాఘవయ్య, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, శాఖ కార్యదర్శిలు డి రామకృష్ణ, జి నాగలక్ష్మి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా ప్లాంటేషన్ డే

### ఆయిల్ ఫెడ్ అధికారుల ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ మొక్కల పంపిణీ



**అశ్వాపురం జూన్ 12 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని రైతులకు గురువారం మెగా ప్లాంటేషన్ డే సందర్భంగా జిల్లా హార్టీ కల్చర్ అధికారి కిశోర్ డివిజన్ అధికారి రాధాకృష్ణ పిలుపు మేరకు ఆయిల్ ఫెడ్ అధికారులు అశ్వాపురంలో రైతులకు 80% సబ్సిడీ పై పామ్ ఆయిల్ మొక్కల పంపిణీ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అశ్వాపురం మండలంలో దాదాపు 400 ఎకరాలు సాగుతుండగా విస్తీర్ణం భారీగా పెంచేందుకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను వినియోగించుకోవాలని ఆయిల్ ఫెడ్ అధికారులు పిలుపునిచ్చారు. మొక్కలకే కాకుండా డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై కూడా సబ్సిడీ వస్తుందన్నారు. అంతే కాకుండా ఎకరానికి రూ.4200 ల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వటం జరుగుతుంది. అంతర్గత పంటలపై అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారులు వికాస్, ప్రవీణ్, రైతులు ఓరుగంటి బిక్ష్మయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఈదర అప్పారావు, కందుల ప్రసాదరావు, ముప్పారపు సత్యనారాయణ, రాయల కృష్ణ, కోటయ్య, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అమ్మ మాట అంగన్వాడీ బాట

**అశ్వాపురం జూన్ 12 నవభూమి:** ఆశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల గొల్లగూడెం, ఎస్సీ బంజారా, చంద్రబాబు నగర్, పాత సీతారాంపురం, ఆనందపురం, కోర్స వారిగూడెం, అంగన్వాడి సెంటర్ లలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట, అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి 3 సంవత్సరాల పిల్లలను గుర్తించి వారి ఇళ్ళకు వెళ్లి అంగన్వాడీ కేంద్రాలకు రావలసిందిగా ప్రోత్సహిస్తూ, స్కూల్లో జాయిన్ చేయడం జరిగింది అంగన్వాడి కేంద్రాల్లో చదువుకున్న వారికి సర్టిఫికెట్లు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సావిత్రి అంగన్వాడి టీచర్స్, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు చిన్నారులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు





# సమగ్ర సస్యరక్షణ చర్యలతో...

- గుడిమల్లలో విజయ వంతమైన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం
- వరిలో చీడ పీడల ఉధృతి నివారణ



**ఖమ్మం రూరల్, నవభూమి, జూన్ 12:** సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటిస్తే వరిలో చీడ పీడల ఉధృతి తగ్గించవచ్చని భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రిన్సిపల్, సైంటిస్ట్ డాక్టర్ సి. హెచ్. పద్మావతి తెలిపారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని గుడిమల్ల గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ ఆధ్వర్యంలో రైతులకు క్షేత్ర స్థాయి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరిని ఆశించు దోమ, కాండం తొలుచు పురుగు, ఆకు ముడుత, ఉల్లికోడు, కంకినల్లి, అగ్గితెగులు, ఎండాకు తెగులు, పొట్టకుళ్ళు యాజమాన్య పదత్తుల గురించి వివరించారు. వారి సంస్థ రూపొందించిన రైస్ క్లినిక్ యాప్ గురించి తెలిపారు. అలాగే తక్కువ ఖర్చు తో అధిక దిగుబడి సాదించుటకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించుకోవాలని, నేరుగా విత్తే వరి సాగులో యాజమాన్య పదత్తులపై ఆవగవాన కల్పించారు. అలాగే కె.వికె గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ హెడ్ ఇన్చార్జి డి.నరేష్ రైతులకు భూసార పరీక్ష కి మట్టిని సేకరించే విధానం, వివిధ రకాల జీవన ఎరువుల వాడకం, వాటి వల్ల ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాల గురించి వివరించారు. అదే విదంగా ఎరువులు ఒకే దఫా కాకుండా మూడు నాలుగు దఫాలుగా ఉపయోగించేలా రైతులు ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలడం వల్ల ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, వివిధ పంటలలో చీడపీడల యజమాన్య పద్ధతులు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. పురాతన పద్ధతులతో పాటు తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయం, సమర్ధ నీటి వనరుల ఉపయోగం, డ్రిప్ ఇరిగేషన్ వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమా నగేష్, వ్యవసాయ విస్తరణ అధికారి ఆదర్శ్, పంచాయితీ సెక్రెటరీ మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ డీలర్‌లతో అధికారుల సమావేశం





**జూలూరుపాడు, జూన్ 12 (నవభూమి ప్రతినిధి)** నైరుతి ఆగమనం ముందస్తుగా రావటంతో అనుకూల సమయంలో వర్షాలు కురుస్తుండడంతో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయింది. రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్నారు. దుక్కులు సిద్ధం చేసి విత్తనాలు నాటుతున్న వేళ రైతులను మోసం చేయడానికి అక్రమార్కులు దోపిడీకి తెర లేపారు. మొన్న ఏనుకూరు మండలంలో కోట్లాది రూపాయల నకిలీ విత్తనాలు, నిన్న జూలురుపాడులో అనుమతులు లేని విత్తనాలు డోర్ డెలివరీ చేస్తుండడంతో అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. విపత్కర స్థితిని పకడ్బందీగా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. దానిలో బాగంగా గురువారం మండల కేంద్రంలో ఆర్య వైశ్య కళ్యాణ మంటపం లో వ్యవసాయ,పోలీస్ అధికారుల టాస్క్ ఫోర్స్ బృందం విత్తనాలు,ఎరువులు పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏ డి ఎ నరసింహా రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి డీలర్లు మండలంలో నకిలీ,అనుమతి లేని విత్తనాలు పురుగుమందులు సరఫరా కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రశీదు పై బ్యాచ్, లాట్ నెంబర్ తో సహా తది తర వివరాలు నమోదుచేయాలన్నారు. రైతులు విధిగా రశీదు భద్రపరచాలని సూచించారు. డీలర్ లు స్టాక్ వివరాలు బహిరంగంగా ప్రదర్శించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు పురుగు మందులు అమ్ముతున్న సమాచారం ఉంటే మాకు తెలియజేయాలని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మండల వ్యవసాయ అధికారి జి దీపక్ ఆనంద్ మాట్లాడుతూ ప్రతి మంగళ వారం రైతు నేస్తం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయ సిబ్బంది ఎల్ల వేళలా అందుబాటులో ఉన్నామని సమస్యలు మా దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ బాధ్యులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మంగమూడి నాగేశ్వరరావు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సారాయి తయారీకి ఉపయోగించే నల్లబెల్లం పట్టివేత

**జూలూరుపాడు, జూన్ 12 (నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వం నిషేధించిన సారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం,పటిక ను పట్టుకొని నిందితుని అదుపులోకి తీసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సాయిరాం తండా గ్రామానికి చెందిన హలవత్ శ్రీను అనే వ్యక్తి సుమారు రెండు క్వింటాళ్ల నల్లబెల్లం,40 కేజీల పటిక ను తన ఇంటి ఆవరణలో నిల్వచేసుకుని ఉండగా సమాచారం అందుకున్న స్థానిక ఎస్ ఐ బాదావత్ రవి తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేసి నల్లబెల్లం,పటికను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ 24,600 రూపాయలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



పాల్గొన్న పోలీస్ సిబ్బందిని స్థానిక సి ఐ ఇంద్రా సేనా రెడ్డి అభినందించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు ఒకరు మృతి

### మరొకరికి తీవ్ర గాయాలు







**సత్తుపల్లి, నవభూమి, జూన్12 :** మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన పట్టణ శివారులో గురువారం ఉదయం చోటు చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మండలం, రామ గోవిందపురం పంచాయతీ, కొమురం భీం కాలనీకి చెందిన భూక్యా రాము (45) కాకా ఏసు బాబు,ఇద్దరు సత్తుపల్లి నుంచి గంగారం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ,మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు ఏలూరు వైపుకు వెళ్తుంది. ఈ క్రమంలో పట్టణ శివారులోని తమ్మిలేరు వంతెన సమీపంలో ఆర్టీసీ బస్ బైక్ ను ఓవర్టేక్ చేసే క్రమంలో బస్ ముందు భాగం బైక్ కు తగలటం, బైక్ బస్ వెనక టైర్ల కిందకు వెళ్ళింది. బైక్ పై ఉన్న భ్యాక రాము (45) బస్సు కింద పడగా అతనిపైకి బస్సు టైరు ఎక్కటంతో శరీర భాగాలు నుజ్జు నుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక వ్యక్తి కాకా ఏసుబాబుకు తీవ్ర గాయాలు కాగా అతనిని హుటాహుటిన సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. మృతుడు భ్యూకా రాము భార్య నాలుగేళ్ల క్రితం చనిపోయింది. ఇద్దరు ఆడపిల్లలకు ఇంత కాలం పెద్ద దిక్కుగా నిలిచిన తండ్రి రాము రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఇద్దరు ఆడపిల్లలు అనాధలుగా మిగిలారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటనపై స్థానిక సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విత్తనాల విక్రయాల డీలర్లు నిబంధనలు పాటించాలి

**గార్ల, నవభూమి, జూన్ 12:** గార్ల మండలం పరిధిలోని విత్తనాల విక్రయాల డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ విక్రయాలు జరపాలని, ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీడ్ టాస్క్ ఫోర్స్ అధికారులైన గార్ల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, గార్ల ఎస్ఐ రియాజ్ పాష హెచ్చరించారు. మండలం పరిధిలోని పలు విక్రయాల డీలర్ల షాపులను గురువారం తనిఖీ చెయడం తో పాటు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి టి 3 పత్తి రకం షాపు లో నిల్వ ఉంచిన, రైతులకు అమ్మ జూపిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాలు, నాసిరకం విత్తనాలు షాపు లో కనిపిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. విత్తనాలను కొనుగోలు చేసిన ప్రతి రైతుకు విధిగా బిల్లు అందించడం తో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించాలని, అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.



## మొలుగుమాడులో భూ సర్వేను పరిశీలించిన ఏడి శ్రీనివాస్



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్12:** రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో నూతనంగా ఏర్పాటుచేసిన భూభారతిచట్టంలో భాగం గా ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైనమండలపరిధిలోనిమొలుగుమాడు గ్రామంలో నిర్వహిస్తున్న భూ సర్వేను సర్వే%డ%ల్యాండ్స్ ఏడీ శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఎర్రుపాలెంమండల పరిధి లోని ములుగుమాడుగ్రామాన్ని ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడంతో ఆ గ్రామంలోని భూములను జిల్లా సర్వే అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సర్వే అధికారులతో శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వేలో ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావులేకుండాపారదర్శకంగా సర్వే చేయాలనిసూచించారు. రైతులకు ఎటువంటిఇబ్బందికలగకుండాత్వరగతిన సర్వేనుపూర్తిచేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో సర్వేఅధికారులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పోస్టుమాస్టర్ మృతి



**కారేపల్లి,నవభూమి, జూన్12:** కారేపల్లి మండలం విశ్వనాధపల్లి పోస్టు మాస్టర్, నవభూమి పత్రిక బ్యూరో తాత శ్రీనివాసరావు సోదరుడు తాత అచ్చారావు(59) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. తెల్లవారుజామునా చాతిలో నొప్పి వస్తుందని మోటర్ సైకిల్పై స్థానిక గ్రామీణ వైద్యుని సంప్రదించాడు. పరిస్థితి విషమిస్తుండటంతో కుటుంబ సభ్యులు అచ్చారావును ఖమ్మం అసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. అచ్చారావు పోస్టు మాస్టర్ తో పాటు గ్రామంలో కేబుల్ అపరేటర్గా పని చేస్తున్నాడు. మృతునికి భార్య భారతి, కుమారుడు ప్రవీణ్, కుమార్తె స్రవంతి ఉన్నారు. మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళ్లు అర్పించారు. నివాళ్లు అర్పించినవారిలో బీఆర్ఎస్ నాయకులు గిరిబాబు, ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాసరావు, ముత్యాల వెంకటప్పారావు తదితరులు ఉన్నారు.

## సింగరేణి డైరెక్టర్ పా గా గౌతమ్ పొట్రు

### ఖమ్మం కలెక్టర్ గా అనుదీప్

**కొత్తగూడెం జూన్ 12 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థలో చాలా కాలం తరువాత ఐఏఎస్ అధికారిని సిబ్బంది వ్యవహారాలు, సంక్షేమ సంచాలకునిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ గా ఉన్న 2015 బ్యాచ్ ఐ ఏ ఎస్ అధికారి గౌతమ్ పొట్రు ను సింగరేణి డైరెక్టర్ పా గా నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా దురిశెట్టి అనుదీప్ ను నియమించారు.





## పాఠశాల విద్యార్థులకు పునః స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

### మోగిన బడి గంట తెరుచుకున్న తలుపులు





**జూలూరుపాడు, జూన్ 12 (నవభూమి ప్రతినిధి)** యాభై రోజుల విరామం తర్వాత పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. ఆటపాటలతో గడిపిన విద్యార్థులకు గురువారం తొలి రోజు ఉపాధ్యాయ బృందం వారికి స్వాగతం పలికి ఆహ్వానించారు. నూతన విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరినొకరు అభినందించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. మొదటి రోజునే విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు,ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. తరగతి సమయ పట్టిక ఏర్పాటు చేసుకొని శుక్రవారం నుంచి తరగతులు ప్రారంభిస్తామని, ఒక పక్క బడిబాట కార్యక్రమం నిర్వహిస్తూ విద్యాబోధన చేస్తామని ప్రధాన ఉపాధ్యాయులు తప్పెట లక్ష్మీ నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాస రావు,గురుమూర్తి,శాంత కుమారి, ఉమా,లలిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు పునః ప్రారంభం

**అశ్వాపురం జూన్ 12 నవభూమి:** అశ్వాపురం మండలం కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు రెండు నెలలు వేసవి సెలవులతో ఆట, పాటలతో చిందులేసిన విద్యార్థులకు నేటితో సెలవులకు తెరపడింది. గురువారం నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పున: ప్రారంభం కావడంతో విద్యార్థులు పాఠశాలకు దారి పట్టారు. వేసవి సెలవులు ముగివ్వడంతో కొందరు చిన్నారులు పాఠశాలలకు పోవడానికి మారం వేస్తున్నారు."స్కూల్ కి పోను డాడీ.. పోను మమ్మీ అంటూ" కొందరు విద్యార్థులు ఇంటి వద్దనే ఉండటం గమనార్హం. పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు నూతన అకడమిక్ కావడం, ఒక తరగతి క్లాస్ పెరగడంతో తమ క్లాస్ రూమ్స్ ఎక్కడ ఉన్నాయని వెతుకుతు చివరికి తమ క్లాస్ రూమ్స్ లోకి చేరుకున్నారు. ఇన్ని రోజులు బాల్, బ్యాట్,సైకిల్ తదితర ఆట వస్తువులు పట్టుకున్న విద్యార్థులు నేటి నుంచి పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు రెడీ అయ్యారు. ఇకపోతే ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఆదేశిస్తే విద్యార్థుల సంఖ్య పెంచేందుకు సెలవులలోనే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల మానేసిన విద్యార్థులను,కొత్త విద్యార్థులను పాఠశాలలో చేర్పించే పనిలో నిమగ్నమయ్యారు. మరో వైపు ప్రైవేట్ పాఠశాలలు తమ పాఠశాల సంఖ్య పెంచుకోవడానికి జూన్ 1 నుంచి ప్రవేశాలు తీసుకుంటున్నారు. ప్రతి విద్యా సంవత్సరం జూన్ 11 వరకు వేసవి సెలవును ప్రకటించిన ప్రభుత్వం 12వ తేదీ గురువారం నుంచి పాఠశాలల పునః ప్రారంభించాలని ఆదేశించింది. దీంతో గురువారం నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకోనున్నాయి. విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు స్వాగతం కూడా పలికారు. కొన్ని గ్రామాలలోని పాఠశాలలో ఆదర్శ పాఠశాలలు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ అందజేశారు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పని చేయడం గమనార్హం. ఇకపోతే నూతన విద్యా సంవత్సరం మొదలు కావడంతో అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు తమ ఉపాధి కోసం కొన్ని పాఠశాలలో చేరడం గమనార్హం



## గోపాల పురంలో పుస్తకాల పంపిణీ



**గార్ల, నవభూమి, జూన్ 12:** ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య,నోటు పుస్తకాలను గురువారం గార్ల మండలం గోపాల పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి మంకిడి వీరభద్రరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యా లో ఉన్నతులుగా ఎదగాలని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఎం. రామచంద్రు, ఉపాధ్యాయులు శివ, మధు, వీరభద్రం, రాజశేఖర్, కిషన్, మాన్ సింగ్, బుచ్చా, తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల పంపిణీ




**ములకలపల్లి జూన్ 12 నవభూమి:** మండలంలోని జిపిఎస్ రేగులకుంట పాఠశాల నందు విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలు, ఒక జత బట్టలు ప్రభుత్వం ద్వారా ఉచితంగా వచ్చినవి. వాటిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ, ఉపాధ్యాయుల సమక్షంలో గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రారంభోత్సవం నాడే అన్ని పాఠ్యపుస్తకాలు, ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేగులకుంట హెచ్ ఎం శంకర్, ఉపాధ్యాయులు సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై మాజీ ఎంపీపీ జల్లిపల్లి దిగ్భ్రాంతి

**అశ్వారావుపేట టౌన్ జూన్ 12 నవభూమి:** గుజరాత్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుజరాత్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళు తున్న విమానం జనావాసాలపై కుప్పకూలిన ఘటన తన హృదయాన్ని కలిచివేసిందన్నారు. విమాన ప్రమాదంలో ప్రయాణికులు, స్థానికులు, మెడికోలు మరణించడం అత్యంత దురదృష్టకరం అన్నారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని భరించే శక్తి బాధిత కుటుంబాలకు లభించాలని ప్రార్థించారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## మామునూరు లక్ష్మీపురం రెవెన్యూ సదస్సులను పరిశీలించిన ఆర్డీవో




**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 12:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రైతు సదస్సులతో రైతుల భూసమస్యలు పరిష్కారంఅవుతా యనిఆర్డీవో జి నరసింహారావుతెలిపారు. గురువారం మండల పరిధిలోని మాము నూరు,లక్ష్మీపురంగ్రామాలలోనిర్వహించి న రైతుసదస్సులనుతాసిల్దార్ఉషాశారద తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూభాతి చట్టం తీసుకు వచ్చిందని తెలిపారు. గతంలో ధరణిచట్టంలోపరిష్కారంకానీభూసమస్యలకు భూభారతి చట్టంలో పరిష్కరించేందు కు ప్రభుత్వంఅవకాశం కల్పించిందన్నారు. పలు సమస్యలను రైతులు భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకునేందుకు వీలుకలుగుతుందన్నారు. మామునూరు రైతు సదస్సులో178 దరఖాస్తులు, లక్ష్మీ పురం రైతు సదస్సులో 26 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,శీలం శ్రీనివాసరెడ్డి,ఆర్ ఐ లు ఎస్ రవికుమార్,బి రాజశేఖర్,ఏఎస్ ఓ జాన్ దర్గా సాహేబ్,యుడిసి శిరీష, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది చందు, వరలక్ష్మి,రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులులేని పాఠశాలను పునః ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**ఏర్రుపాలెం,నవభూమి,జూన్ 12:** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం హరిజనవాడ పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ గురువారం సందర్శించి పాఠశాలను పున ప్రారంభించారు. గతంలో ఈ పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలను మూసివేశారు. అడిషనల్ కలెక్టర్ హాజరైన విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. తమపిల్లలను తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని, ఈ పాఠశాల నిరంతరం కొనసాగేలా తల్లి దండ్రులుసహకరించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు దుస్తులు,నాణ్య మైనభోజనం, స్కాలర్షిప్పులను, పాఠ్య,నో ట్ పుస్తకాలనుఅందిస్తుందని తెలిపారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయరాలు త్రివేణిని విలేజ్ ఎడ్యు కేషన్ రిజిస్టర్ వివరాలను అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో అంగవైకల్యం ఉన్న విద్యార్థుల వివరాలు ఎంఈఓ మురళీ మోహన్రావుని,ఉపాధ్యాయురాలుని అడిగితెలుసుకున్నారు. అంగ వైకల్యము ఉన్న విద్యార్థులనిభవితసెంటర్కిపంపిం చాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమం లోమండలవిద్యాశాఖఅధికారి బి మురళీ మోహన్ రావు,ఎంపీడీవో బి సురేంద్ర, అంగన్వాడి సూపర్వైజర్ సరిత,శ్రీలక్ష్మి, గ్రామస్తులు,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రంగారెడ్డి, సిఆర్పి శ్రీలత,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పుల్లమ్మ,కళాజాతబృంద సభ్యులు ,గ్రామస్తులు సుబ్బారావు,ఇశ్రాయేలు, రమేష్,వెంకటేశ్వరావు, స్వామి, మహాలక్ష్మి ,రుక్మిణి,పద్మ తదితరులు పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ శ్రీజ సమక్షంలో కళా జాత బృందంసభ్యులుగ్రామస్తులకు తమ కళాజాత పాటలతో ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపాలని,విద్యార్థులకు అందుతున్న వసతులను సూచిస్తూ పాటలుపాడి చైతన్యం చేశారు.



## జమలాపురం పాఠశాల తెలంగాణ మోడల్ స్కూల్‌గా ఎంపిక...ఎంఈఓ.



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 12 :** మండల పరిధిలోని జమలాపురంఉన్నత పాఠశాల మోడల్ స్కూల్(తెలంగాణపబ్లిక్ స్కూల్) గా అప్ గ్రేడ్ అయిందనిగ్రామ విద్యార్థులు ,చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులవైపు పయనించాలని ఎంఈఓ బి మురళీమోహన్రావు అన్నారు. గురువారం పాఠశాలలుప్రారంభం సందర్భంగా ఎంఈఓ మురళీమోహన్రావు జమలాపురం పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులకు,విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో జమలాపురం పాఠశాల తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. నర్సరీ నుండి ఇంటర్ వరకు ఒకే కాంప్లెక్స్ లో చదువుకునేలా విద్యార్థులకు అవ కాశం కలుగుతుందన్నారు. జమలాపురం గ్రామం నుండి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే 6, 7తరగతుల విద్యార్థులు ఈ విద్య సంవత్సరం నుండే తమ నమోదును జమలాపురం పాఠశాలలో చేసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో దాదాపు మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలలో చేరే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అందుకే ముందుగా జమలాపురం గ్రామంలోని విద్యార్థులు ఈ మోడల్ స్కూల్లో చేరాలని అన్నారు. జమలాపురం పాఠశాలలో విద్యార్థులకుఅన్ని వసతులు ఉన్నాయనితెలిపారు. ప్రభుత్వ పాఠశాల లలో చదువుకునే విద్యార్థులకు డొనేషన్స్ ఫీజులు ఉండవని,బాలురకు బాలికలకు వేరువేరుగా బాత్రూములు ఉన్నాయని తెలిపారు. జమలాపురం పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులకు ఫ్రీ కోచింగ్ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల అభిరుచినిబట్టి ప్రత్యేక ఆటలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పాఠశాలలో 100% ఇంగ్లీష్ మీడియం తరగతులు,డిజిటల్ క్లాసులు నిర్వహిస్తున్నారని అన్నారు. గ్రామంలోని విద్యార్థులుతమఉన్నతికి బంగారు బాట లు వేసుకోవాలి అన్నారు. అనంతరం ఎంఈఓ మురళీ మోహన రావు,హెచ్ఎం జ్యోతిశ్రీ,ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పురి శ్రీనివాసరావు లు విద్యార్థలకు పాఠ్య,నోట్ పుస్తకములు,ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు బాలకృష్ణ,లక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల మంజూరుకి ఆదాయ పరిమితి పెంచాలి : మునిగడప వెంకటేశ్వర్లు

**రామవరం-నవభూమి:** ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) అర్హత మంజూరు ఆదాయ పరిమితి నిబంధన రూ.2 లక్షల నుండి రూ.3 లక్షలకి పెంచి పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నేతాజీ బస్తీలో జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆహార భద్రత (రేషన్) కార్డుల మంజూరులో ఆదాయ పరిమితి రూ.2 లక్షలు దాటిన వారికి రేషన్ కార్డులు అందని ద్రాక్షగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికుల పెన్షన్ లేదా ఒక ప్రైవేటు కార్మికుడి వేతనాన్ని పరిగణలోకి తీసుకుని రూ.2 లక్షలు ఆదాయం దాటితే రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని, ఇది సరికాదన్నారు. నిలకడ లేని ప్రైవేట్ కార్మికుల వేతనాన్ని పరిగణలోకి తీసుకోవడం సరికాదన్నారు. ఆదాయంలో ఖర్చులు పోను మిగిలిన దాన్నే ఆదాయంగా తీసుకోవాలే తప్ప వచ్చిన మొత్తాన్ని ఆదాయంగా తీసుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వ పథకాలకు ఆదాయ పరిమితులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ఆదాయ పరిమితిని రూ.5 లక్షలకు పెంచినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు పెంచడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎంతోకాలంగా గ్రామీణ ప్రాంతాలకి లక్షన్నర, పట్టణ ప్రాంతాలకు రెండు లక్షల రూపాయల ఆదాయ పరిమితి కొనసాగించడం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళ నాయకురాలు ముద్ద మార్తమ్మ, నాయకులు సబ్బని పాపారావు, జిట్టా నవీన్, దేవాపుత్రరాజమని, ముంతాజ్ ,కోటేశ్వరి, రాధా ,అబ్బాస్ పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ వ్యాపారులకు స్టాండ్ గొడుగుల వితరణ



**రామవరం, -నవభూమి:** ఎండనక, వాననక వీధి వ్యాపారులు తమ కుటుంబం కోసం పడుతున్న కష్టం వారిని కలచివేసింది. తమ వంతుగా వారికి ఏదైనా సాయంచేయ తలంచారు. అనుకున్నదే తడవుగా స్టాండ్ గొడుగులు కొని అందజేశారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు కుమారుడు ఎం.జోని విన్సెంట్, షకీనా మాథ్యూస్ దంపతులు పెద్ద మనసు చాటుకున్నారు. వారి కుమార్తె ఐరా పేరు మీద వీధి వ్యాపారులకు ఎండ, వాన నుండి కాపాడుకునేందుకు గొడుగులను అందజేశారు. సుమారు రూ.6 వేల విలువైన గొడుగులను కొత్తగూడెం సెంటర్‌లోని వీధి వ్యాపారులకు గురువారం పంపిణీ చేశారు. వీరి సేవా కార్యక్రమానికి పలువురు అభినందనలు తెలిపారు.

# మా భూమి మాకు కావాలి

**కొత్తగూడెం -నవభూమి:** 'మా భూమి మకే కావాలి ' అని ఆదివాసీలు అశ్వారావుపేట నుండి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. చంటి పిల్లలకు ఎత్తుకొని, యువకులు, వృద్ధులు సుమారు 80 కిలోమీటర్లు 150 కుటుంబాలు మూడు రోజులుగా పాదయాత్ర చేశారు. న్యాయం జరిగే వరకు కదిలేది లేదని జోరు వానలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేయడంతో ఎట్టకేలకు జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ వారి సమస్యను సావధానంగా విన్నారు. జిల్లా కలెక్టర్‌కు సమస్యను వివరించి 10 రోజుల్లోగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.అశ్వారావుపేట మండలం రామన్నగూడెంలో నివాసం ఉంటున్న ఆదివాసీలు సర్వే నంబర్ 30, 36, 39లో 1954 నుండి 150 కుటుంబాలు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నట్లు ఆదివాసి నాయకుడు మడకం నాగేశ్వర్ రావు తెలిపారు. పట్టా పాస్ పుస్తకాలు సైతం ప్రభుత్వం ఇచ్చిందని, అయినప్పటికీ లంకలపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ ఇదే అంటూ, ఇది అటవీ శాఖకు చెందినదని ఆదివాసీలను ఇబ్బందులు పెడుతూ వ్యవసాయం చేసుకోకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు సైతం 2011లో సదరు భూమి సాగు చేసుకుంటున్న 573 ఎకరాలు ఆదివాసీలదేనని స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ కోర్టు తీర్పును సైతం అధికారులు అమలు చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గత దశాబ్ద కాలంగా అధికారులు ఈ సమస్యను పట్టించుకోకుండా తమను సేద్యం చేయకుండా అడ్డుకుంటున్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జాయింట్ సర్వే చేయించి మా భూములు మాకు అప్పగించాలని కోరారు.అదే విధంగా రామన్నగూడెంలో మంజూరైన నాలుగు ఇందిరమ్మ గృహాలను సైతం గిరిజనేతరులకు కేటాయించి 'పేసా ' చట్టంను తుంగలో తొక్కారని, ఆదివాసీలకు అన్యాయం చేస్తున్న ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు ఆదివాసి హక్కుల సంఘం, తుడుం దెబ్బ నాయకులు వాసం రామకృష్ణ దొర, ఆరెం ప్రశాంత్ తదితరులు సంఘీభావం తెలిపారు. పది రోజుల్లో సమస్య పరిష్కరించకుంటే భూమిని స్వాధీనం చేసుకుంటామని అధికారులకు స్పష్టం చేశారు.



## పేద ప్రజలకు ఇళ్లు కట్టించాలని

# ప్రస్తావించింది కమ్యూనిస్టులే

- కార్మిక కర్షకుల హక్కుల కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఎనలేని పోరాటాలు
- జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు




**కామేపల్లి,నవభూమి, జూన్ 12 :** పేద ప్రజలకు ఇళ్లు కట్టిం చాలని మొదటిసారి అసెంబ్లీ లో ప్రస్తావించింది కమ్యూనిస్టు లేనని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరా వు,జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు ఏపూరి లతా దేవి, జిల్లా కమిటీ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ఎర్రబాబు అన్నారు.కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో గురు వారం నిర్వహించిన సిపిఐ పా ర్టీ 18వ,మహాసభలో వారు పా ల్గొని ప్రసంగించారు.కార్మిక,కర్ష కుల హక్కుల కోసం పార్టీ ఎన లేని పోరాటాలు చేస్తుందన్నా రు.ప్రజల పక్షాన పోరాడేది క మ్యూనిస్టులే అన్నారు.ఎన్ని కల్లో గెలిచిన,ఓడిన నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది క మ్యూని స్టులేనని అన్నారు. దోపిడి,అనచివేతకు గురవుతు న్న ఏజెన్సీ గ్రామాల ప్రజల జీవ న ప్రమాణా మార్పుకు నాంది పలికి ఆధునికత వైపు నడి పించింది ఎర్రజెండానే అన్నా రు.అసమానతలు లేని సమా జ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని,అన్యా యం, దోపిడి, అణచివేత, ఉన్నంతకాలం ఎర్ర జెండా ఉంటుందని, స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న,సమ స్యలపై కమ్యూనిస్టు పార్టీ నాయకులు,కార్యకర్తలు పూర్తి అవగాహనతో ప్రజా సమస్య లపై నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనన్నారు.దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్య తిరేక పాలన,కొనసాగిస్తుందని, ఆపరేషన్ కగారు పేరుతో,అ మాయక పేద ప్రజల ప్రాణాల నుబిజెపి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు,ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఐ సత్తా చాటు తుందని ధీమా వ్యక్తం చేశారు. సిపిఐ శ్రేణులు,కార్యకర్తలు, నాయకులు,ఎన్నికలకు సిద్ధం గా ఉండాలని పిలుపునిచ్చా రు.తొలుత తాళ్లగూడెం గ్రామంలో మండల మహాసభ సందర్భంగా సిపిఐ, జెండాను ఎగరవేశారు.ఈ మండల మ హాసభలో ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి శివ,కామే పల్లి మండల సిపిఐ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పుచ్చకాయ ల కృష్ణ యాదవ్,మండల నాయకులు పుచ్చకాయల వెంకటకృష్ణ,పుచ్చకాయల శ్రీను, పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు,శతకోటి సత్యనా రాయణ,సిరిపురపు ప్రభాకర్ రావు,బండి శ్రీను,అమరబో యిన తిరపయ్య,ఎస్ కె సలీం, అంబడపూడి జగ్గయ్య,పుచ్చ కాయల కోటయ్య,య ర్రబోయిన వెంకటస్వామి, వంకాయల పాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.సిపిఐ మండల కార్యదర్శిగా పుచ్చకాయల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నిక:కామేపల్లి మండల సిపిఐ, కార్యదర్శిగా మండల పరిధి లోని తాళ్లగూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయ కులు పుచ్చకాయల వెంకటేశ్వ ర్లు ఐదవ సారి ఏకగ్రీవంగా ఎ న్నికయ్యారు.మండల మహాస భలో మండల పార్టీ ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.స హాయ కార్యదర్శిగా పుచ్చకా యల వెంకటకృష్ణ,నామ అ ప్పారావు, అమరబోయిన సాయి లను ఎన్నుకున్నారు. అదే విధంగా మండల కార్యవర్గ సభ్యులు,కౌన్సిల్ సభ్యులను మొత్తం 29 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది.ఈ సందర్భంగా మండల కార్యదర్శిగా ఎన్నికైన పుచ్చకాయల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- భూమిపూజ కార్యక్రమంలో మేకల మల్లి బాబు యాదవ్

**కామేపల్లి,నవభూమి,జూన్ 12 :** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించినట్లుగా పథకాలు దశలవారీగా అమలు అవుతా యని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని మాజీ జెడ్పీటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ అన్నారు.కామేపల్లి మండలం రుక్కి తండ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బానోత్ మైనా,లకావత్ సరోజ జాటోత్ సరోజ ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం గురువారం పండుగ వాతావరణంలో జరి గింది.భూమి పూజ ప్రారంభో త్సవ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ తో పాటు మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని పూజా కార్యక్రమం అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లా డుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన లోటు బడ్జెట్ తో ఉన్నప్పటికీ వారు ఇచ్చిన పథకాలను కూడ కొనసాగించ డంతోపాటు ,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేయటం చాలా గొప్ప విషయమని, పథకాల అమలు కొద్దిగా లేటు అవుతుందేమో కానీ, తప్ప కుండా పూర్తిస్థాయిలో మంజూరు అవుతాయని, 2023 డిసెంబర్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎలాగైతే కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించామో, అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ కల్పిం చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఎంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేస్తూ ఉంటే దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పి.ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ నగేష్,సూపరింటెండెంట్ టీ. నరేందర్,పంచాయతీ కార్యద ర్శి ఎండి ఫజల్,ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూ క్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్,మాజీ సర్పంచ్ లాకావత్ బీమా, లాకావత్ రాములు,గుగులో తు రవి,కురసం రాధమ్మ,చల్ల రాజు,బాదావత్ నాగరాజు ఫుల్ చందర్,లబ్ధిదారులు గ్రా మస్తులు భారీగా పాల్గొన్నారు.

